

ఎన్ఈఆర్ ఎక్స్‌లెన్స్‌లో 11న మెగా జాబ్‌మేళా



విశాలాంధ్ర-రణస్థలం: ఎచ్చెర్ల నియోజకవర్గ శాసన సభ్యులు నడుకుదిటి ఈశ్వరరావు ఆధ్వర్యములో ఈ నెల 11న ఎన్ఈఆర్ స్కూల్ అఫ్ ఎక్సలెన్స్ లో జరగనున్న మెగా జాబ్ మేళా ను సద్వినియోగం చేసుకోవాలని స్కూల్ డైరెక్టర్ నడుకుదిటి తేజ కోరారు. హైదరాబాద్ కు చెందిన ఎంఎస్ఎన్ లాబ్ పరిశ్రమ వారు నిర్వహించే ఈ జాబ్ మేళా కు 20 ఏళ్ళ లోపు 2023/ 2024 లో ఇంటర్ బైపీసీ/ఎంపీసీ గ్రూపుల్లో 60 శాతం మార్కులుతో ఉత్తీర్ణత సాధించిన పురుష అభ్యర్థులు హాజరు కావాలని తెలిపారు. ఇంటర్వ్యూ లో ఎంపికైన అభ్యర్థులకు ఉచిత డిగ్రీ తో సహా స్టైఫండ్, ఉద్యోగం కల్పించబడుతుందని తెలిపారు.

పారిశుధ్య కార్మికుల సేవలు నిరుపమానం...

కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్

విశాలాంధ్ర-శ్రీకాకుళం: పారిశుధ్య కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలు నిరుపమానమని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండకర్ అన్నారు. నగరంలోని బాపూజీ కళా మందిరం లో ఈఎస్ఐ ఆసుపత్రి, జెమ్స్ హాస్పటల్ సంయుక్తంగా నిర్వహించిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఆయన స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి ప్రారంభించారు. శ్రీకాకుళం నగరపాలక సంస్థలో పనిచేస్తున్న పారిశుధ్య కార్మికులకు వైద్యులు ఆరోగ్య పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో మాత్రమే కాకుండా అన్ని వేళల్లో డాక్టర్లు, వైద్య సిబ్బందితో పాటు పారిశుధ్య కార్మికులు అందించని సేవలు ఎనలేనివన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకు పాటుబడుతున్న పారిశుధ్య కార్మికులు దైవ సమానులని కొనియాడారు. వారికి అన్నివేళలా అండగా ఉంటామని చెప్పారు. ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రతలోనూ, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలోనూ పారిశుధ్య కార్మికులు ప్రత్యేక శ్రద్ధ చెబుతున్నారని తెలిపారు. నిత్యం అపారిశుధ్య వాతావరణంలో తిరుగుతూ బ్యాక్టీరియా, వైరస్ ల కారణంగా పారిశుధ్య కార్మికులు వ్యాధుల బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా విలయతాండవం చేస్తున్న సమయంలో పారిశుధ్య కార్మికులు ప్రాణాలకు తెగించి సేవలు అందించారని చెప్పారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యం పట్ల తనకు ఎంతో చిత్తశుద్ధి ఉందని వారికి ఏ అవసరం అయినా తాను చేసేందుకు ముందుంటానని తెలిపారు. ప్రభుత్వ పరంగా పారిధ్య కార్మికులకు అందాల్సిన సౌకర్యాలకు తాను బాధ్యత వహిస్తానని చెప్పారు. పారిశుధ్య కార్మికుల ఆరోగ్యంపై బాధ్యతకు ఈఎస్ఐ, జెమ్స్ ఆసుపత్రులు సంయుక్తంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం అభినందనీయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ కమిషనర్ చల్లా ఓబులేషు, జిమ్స్ ఆస్పత్రి ఆర్ఎంవో ప్రవీణ్ కుమార్, అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ తో మానసిక ఉల్లాసం

జిల్లాస్థాయి పోటీలను ప్రారంభించిన శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్

విశాలాంధ్ర-(శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: స్విమ్మింగ్ చేయడం ద్వారా మానసిక, శారీరక ఉల్లాసం కలుగుతుందని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ అన్నారు. జిల్లా స్విమ్మింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నగరంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న స్విమ్మింగ్ పూల్ లో రెండు రోజులపాటు నిర్వహించే స్విమ్మింగ్ జిల్లా స్థాయి పోటీలను ఆయన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ స్విమ్మింగ్ అనేక వ్యాధుల ప్రమాదాన్ని తగ్గిస్తుందని, యువకులు, మధ్య వయస్కులు ఈత కొట్టడాన్ని తమ దినచర్యలో భాగం చేసుకోవాలని సూచించారు. ఈత వలన శరీరంలో అన్ని భాగాలకు వ్యాయామం లభిస్తుందని సంపూర్ణ ఆరోగ్యం గా జీవించేందుకు స్విమ్మింగ్ అవసరమని చెప్పారు. రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీలు నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్న జిల్లా సిమ్మింగ్ అసోసియేషన్ ప్రతినిధులకు అభినందనలు తెలిపారు. భవిష్యత్తులో పోటీల నిర్వహణకు కావలసిన సహాయ సహకారాలు తన వంతు ఎప్పుడూ ఉంటుందని చెప్పారు. జిల్లాలో క్రీడల అభివృద్ధికి అసోసియేషన్లు చేస్తున్న కృషి ఎంతో మెరుగ్గా ఉందని చెప్పారు. ఈరోజు నిర్వహించిన పోటీల్లో వివిధ విభాగాల క్రీడాకారులు ఫ్రీస్టైల్, బ్యాక్ స్టైల్, బట్టర్ ఫ్లై, బెస్ట్ స్ట్రోక్ తదితర విభాగాల్లో పోటీపడ్డారు. ఈ కార్యక్రమంలో స్విమ్మింగ్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే ఎన్ ఎస్ వి ప్రసాద్, డి ఎస్ డి ఓ శ్రీధర్, లైన్స్ క్లబ్ అరసవల్లి అధ్యక్షులు వావిలాపల్లి జగన్నాథ నాయుడు, స్విమ్మింగ్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ని సూర్యారావు, సెక్రటరీ ఝాన్సీ, అందవరపు సంతోష్, చక్రవర్తి, కోచ్ కాంతారావు మురళి, తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే శివాజీ పరామర్శ

విశాలాంధ్ర-మందస: మందస మండలం పలు గ్రామాల్లో ఇటీవల మృతి చెందిన టిడిపి కార్యకర్త లను శనివారం పలాస మాజీ శాసనసభ్యులు గౌతు శ్యామ సుందర శివాజీ ఆయా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తంచేశారు. మండలం సువర్ణపురం,చిన్న బాహాడపల్లి,చిక్కిడిగాం భావనాపురం గ్రామాలకు చెందిన దాసరి శ్రీరాములు, మాధవరావు, డొంకురు కిషోర్ సవర ధర్మారావులు ఇటీవల చనిపోవడంతో వారి కుటుంబాలను కలసి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ మృతుల కుటుంబాలకు అండగా ఉంటుందని తెలిపారు. ఆయనతో పాటు భావన దుర్యోధన,రట్టి లింగరాజు, లబ్బ రుద్రయ్య, బమ్మిడి కర్రయ్య, తమిరి భాస్కరరావు, ముంజేటి చంద్రశేఖర్, సీర దుర్యోధన, రాజాన మహేష్, దుప్పల జగన్నాథరావు, సవర జగన్, సవర ధర్మారావు, గార కృష్ణారావు ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

డిఎస్సీ పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రమణమూర్తి

విశాలాంధ్ర-నరసన్నపేట: మండలంలో పేద విద్యార్థులకు డిఎస్సీ పోటీ పరీక్షల పుస్తకాలను శనివారం ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి పంపిణీ చేశారు. మండలంలో కోమర్తి గ్రామంలో ఒక కళ్యాణ మండపంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. అనంతరం ఆయన విధ్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యతో దేశం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అంతేకాక పేద విద్యార్థుల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని, కొల్లి రాంబాబు ఉచితంగా పోటీ పరీక్షల పుస్తకాలను అందచేయటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంఛార్జ్, బలగ ప్రవీణ్‌కుమార్, టిడిపి మండల అధ్యక్షులు, శిమ్మ చంద్రశేఖర్, ప్రతినిధులు, కింజరాపు సూర్యనారాయణ, పంచిరెడ్డి సత్యన్నారాయణ, శిమ్మ జగన్నాధం, గొద్దు చిట్టిబాబు, రావాడ కృష్ణ, వంజల రామరాజు, తవుడు తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ లకు పంచాయితీ కార్యదర్శులకు రిఫ్రేషరీ శిక్షణ

విశాలాంధ్ర-రణస్థలం: మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ లకు పంచాయితీ కార్యదర్శులకు మూడురోజుల రిఫ్రేషరీ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య అతిధులుగా అసిస్టెంట్ కమిషనర్, ఎండీవో, ఈవోపీఆర్‌డీ మరియు సెక్రెటరీలు, సర్పంచ్ సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచుల సంఘం ఆర్గనైజేషన్ సెక్రటరీ ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా పంచాయతీ రాజ్ ఛాంబర్ అధ్యక్షులు రణస్థలం సర్పంచ్ పిన్నింటి వెంకట భానోజీ నాయుడు మాట్లాడుతూ మండలంలో ఎడ్యుకేటెడ్ సర్పంచ్‌లు అన్‌ఎడ్యుకేటెడ్ సర్పంచ్‌లు ఉన్నందున సర్పంచ్లు, సెక్రెటరీలు పంచాయితీల అభివృద్ధిలో సమిష్టిగా ముందుకువెళ్ళాలని సూచించారు. అలాగే గత ప్రభుత్వం పంచాయతీలను పూర్తిగా నిర్వీర్యం చేసింది, అదేవిధంగా సర్పంచులు గౌరవం లేకుండా చేసింది, అదుపుతప్పిన పంచాయతీలను పంచాయతీ వ్యవస్థలను దాన్ని గాడిలో పెడుతూ ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు చేపట్టిన ప్రభుత్వానికి మరియు అధికారులకు అభినందలు తెలియజేశారు.

సాయి సేవా సంఘం ఆధ్వర్యంలో సామూహిక సీమంతాలు

అసిస్టెంట్ డిఎంహెచ్ఒ

విశాలాంధ్ర-జలుమూరు: మండలం అచ్యుతాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరధిలో అచ్యుతాపురం గ్రామంలో శనివారం సత్య సాయి సేవా సంఘ సభ్యులు ఆధ్వర్యంలో సామూహిక సీమంత కార్యక్రమాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అసిస్టెంట్ తాడేల శ్రీకాంత్ పాల్గొన్నారు. గర్భిణీలు పౌష్టిక ఆహారాన్ని అధిక శాతం తీసుకొనేలా చేయాలని ఆయన అంగన్వాడి సిబ్బందికి సూచించారు. ఆయనతో పాటు స్థానిక వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, సత్య సాయి సేవా సభ్యులు గర్భిణీలు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

కొంక్యాన ట్రస్టు ఆధ్వర్యంలో 11న ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర-శ్రీకాకుళం రూరల్: కొంక్యాన గోవిందరాజులు చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో గార మండలం శాలిహుండాం పంచాయతీ వేణుగోపాలపురంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వద్ద ఈ నెల 11న ఉదయం 9 గంటల నుంచి ఉచిత వైద్య శిబిరం నిర్వహించనున్నట్టు ట్రస్టు చైర్మన్ కొంక్యాన మురళీధర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఈ శిబిరాన్ని ప్రముఖ లేప్రోస్కొపిక్ వైద్య నిపుణులు, మెడికర్ ఎండి డాక్టర్ దానేటి శ్రీధర్ శిబిరాన్ని ప్రారంభిస్తారన్నారు. శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ శిష్టు మనోజ్‌కుమార్, స్త్రీ ప్రసూతి వైద్య నిపుణురాలు డాక్టర్ కొంక్యాన మాధురి, ఎముకలు, కీళ్లవ్యాధి నిపుణులు డాక్టర్ దొంతం ఆదిత్య, డాక్టర్ కాలెపు సంగీతవాణ్, వైద్య నిపుణులు డాక్టర్ దొంతం ప్రియాంక వైద్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. కొంక్యాన ట్రస్టు ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు, మందులు పంపిణీ చేయనున్నట్టు కొంక్యాన మురళీధర్ తెలిపారు. ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ కొంక్యాన ఆదినారాయణ, ఎంపిటీసీ గుండ భాస్కరరావు కోరారు. మరిన్ని వివరాలకు 91772 41335 నెంబర్‌కు సంప్రదించాలన్నారు.

పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన ఎస్పీ మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-హిరమండలం: శనివారం హిరమండలం పోలీస్ స్టేషన్ ను జిల్లా పోలీస్ సూపరేండెంట్ అఫ్ పోలీస్ కె వి మహేశ్వర రెడ్డి సందర్శించి తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లోని పలు రికార్డ్ లను, పోలీస్ క్వార్టర్ లను, పెండింగ్ రికార్డ్ లను ఎస్పీ పరిశీలన చేశారు. అసంఘిక కార్యకలాపాల నియంత్రణ కు చర్యలు తీసుకోవాలని, నేర చరిత్ర లు పై ప్రత్యేక మైన ద్రుష్టి పెట్టాలని ఎస్సై జి నారాయణ స్వామి కి ఆదేశించారు. ఫిర్యాదుదారులనుంచి పిర్యాదులను స్వీకరించాలని వాటి పరిష్కారదిశ గా కౌన్సిలింగు నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎస్సై నారాయణ స్వామి, పోలీస్ సిబ్బంది పోలీస్ అధికారులు ఉన్నారు.

గొర్లే వసంత్ వర్ధంతి సందర్భంగా రక్తదానం

విశాలాంధ్ర-పొందూరు: పొందూరు పట్టణ భగత్ సింగ్ యువజన సంఘం వ్యవస్థాపకులు, జనసేన పార్టీ మండల మాజీ అధ్యక్షులు, సోషల్ వర్కర్ గొర్లె వసంత్ కుమార్ ప్రదమ వర్ధంతి సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీకాకుళం వారి ఆధ్వర్యంలో వసంత కుమార్ అభిమానులు, పలు రాజకీయ నేతలు 50 మంది పాల్గొని రక్తదానం చేశారు. ముందుగా వసంత కుమార్ తల్లిదండ్రులు భగత్ సింగ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మహిళ యూత్ సభ్యురాళ్లు బి భాగ్యలక్ష్మి,కె కళ్యాణులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి రక్తదానంలో పాల్గొన్నారు. మహిళల స్ఫూర్తికి స్పందించిన రాజకీయ నేతలు యువకులు, విద్యావంతులు ముందుకు వచ్చి రక్తదానాన్ని చేశారు. రక్తదాన శిబిరానికి ఏపీ రెడ్ క్రాస్ సొసైటీ అడ్ హాక్ కమిటీ మెంబర్ కాళ్ళకురి సీతారాం, పొందూరు సబ్ బ్రాంచ్ ప్రతినిధి కుమిలి రాజేష్ ల ప్రోత్సాహం,చక్కనైన మోటివేషన్ తో యువకులు స్వచ్ఛందంగా కదలి వచ్చి ఉత్సాహంతో శిబిరంలో రక్త దానాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చిగిలిపల్లి రామ్మోహనరావు, పొందూరు పట్టణ టీడీపీ అధ్యక్షులు అనకాపల్లి శ్రీ రంగనాయకులు (చిన్న రంగా), టిడిపి యూత్ లీడర్ రాధాకృష్ణ, మాజీ ఎంపీటీసీ కోరుకుండ సాయికుమార్ శిబిరాన్ని సందర్శించగా జిల్లా బ్లడ్ బ్యాంక్ మోటివేటర్స్ వెంకీ, చైతన్య,పవన్, జగదీష్, సుజాత, శ్రీనివాస్ రెడ్డి, నారాయణలు పాల్గొన్నారు.

కారిగూడ పాఠశాలను పరిశీలించిన ఐటిడిఎ పీవో

-తల్లితండ్రుల ఆందోళన - గేటు వద్ద బైఠాయింపు

విశాలాంధ్ర-కొత్తూరు: మండలం కారిగూడ మినీ గురుకుల పాఠశాలను ఐటిడిఎ పీవో టి.రాహుల్ కుమార్ రెడ్డి శనివారం పరిశీలించారు. కారిగూడ పాఠశాలలో పలు సమస్యలు ఉన్నాయని విద్యార్థుల తల్లిదండ్రుల ఆందోలన కు దిగారు విద్యార్థులు కు బోజనాలు సక్రమంగా పెట్టడం లేదు హెచ్.ఎం ను ఇక్కడ నుండి వేరే చోటికి బదిలీ చేయాలని తల్లితండ్రులు డిమాండ్ చేశారు. స్పం దించిన పీవో రాహుల్ కుమార్ రెడ్డి శనివారం పాఠశాలను పరిశీలించి, సిబ్బందితో మాట్లాడారు. సమస్యలపై చర్చించారు. ఇక్కడ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటామని హామీ ఇచ్చారు. దీంతో. విద్యార్థుల తల్లితండ్రులు ఆందోలన విరమించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైస్ ఎంపీపీ లోతిగెడ్డ తులసి వరప్రసాద్ రావు మాజీ ఏం.పి.టీ.సి సంజీవరావు పాఠశాల హెచ్ఎం, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డ్రైనేజ్ పూడికను టెక్కలికి దూరంగా పారబోయాలి

విశాలాంధ్ర-టెక్కలి: మండలం లో రెండు రోజుల నుండి టెక్కలి ప్రధాన రహదారిపై పారిశుధ్య పనులు ముమ్మరంగా జరుగుతున్న విషయం అందరికి తెలిసిందే. అయితే, వీధుల్లో చెత్త తీసుకువెళ్లి ఇంటిలో పారేసినట్లు...మురికి కాలువ తాలూకా చెత్త తీసుకువెళ్లి టెక్కలి మధ్యలో స్థానిక ఆదిత్య కల్యాణ మండపం సమీపంలో పారబోస్తున్నారని శని వారం స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ లింగరాజు చిట్టిబారికి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టెక్కలిలో గత ఎన్నో సంవత్సరాలుగా డ్రైనేజీలు పూడికను శుభ్రపరచక ప్రజల అనేక ఇబ్బందులు కలిగించడం ఒక ఎత్తు అయితే, నేడు అదే డ్రైనేజ్ క్లీన్ చేసిన ఆ సంతోషం కొన్ని నిమిషాలైనా మిగలకుండా చేస్తున్నారని అంటు న్నారు. డ్రైనేజీలో మురికి పూడికను తీసి టెక్కలి నడి మధ్యలో పారబోస్తు న్నారని, దీనివలన కొద్దిపాటి వర్షాలకు క్రింద ప్రాంతం అయిన ఎన్టీఆర్ కాలనీ ఒకటి, రెండు, మూడు, వీధులలో డ్రైనేజ్ జామ్ అయ్యి స్థానికులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారంటూ వాపోయారు. ఆ పారబోసిన మురికి పూడిక నుండి ఆ చుట్టుపక్కలంతా దుర్వాసన వెదజిల్లుతుందని, దీనితో దోమలు, క్రిమికీటకాలు పెరిగిపోయి స్థానిక ప్రజలకు సీజనల్ వ్యాధుల, మలేరియా, టైఫాయిడ్ తో అనారోగ్య పాలవుతున్నారని అంటున్నారు. దీనిని ఉన్నత అధికారులు స్పందించి వెంటనే ఆ మురికి పుడిక ను టెక్కలి నుండి దూరంగా తీసుకువెళ్లి పారబోయాలని స్థానిక ప్రజలు, స్వచ్ఛభారత్ జిల్లా కన్వీనర్ లింగరాజు కోరుతున్నారు.

ఐక్యతతోనే హక్కుల సాధన...

విశాలాంధ్ర-సోంపేట/కంచిలి: అన్ని వర్గాల్లోను హక్కుల సాధనకు సమస్యల పరిష్కారానికి ఐక్యత చాలా అవసరమని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉపాధ్యాయ ఫెడరేషన్ కంచిలి శాఖ ప్రతినిధి దుర్గాప్రసాద్ పాడి పేర్కొన్నారు. యుటిఎఫ్ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా కంచిలిలో శనివారం సీఐటియు కార్యాలయ ప్రాంగణంలో యుటిఎఫ్ పతాకాన్ని ఐటిడిఎ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సీనియర్ యుటిఎఫ్ నేత దుర్గాప్రసాద్ పాడి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ హక్కుల పరిష్కారంలో యుటిఎఫ్ పాత్ర ఎనలేనిదని అన్నారు. ఉపాధ్యాయుల సంఘటితం కోసం నిరంతరం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ మెంబర్ సుదర్శన బెహరా, మండల ప్రధాన కార్యదర్శి నల్లాన రవి, మండల అధ్యక్షులు మురళీనాయక్, గౌరవ అధ్యక్షులు త్రినాథ్‌సాహు, మండల కోశాధికారి పి.త్రినాథ్, జాకబ్ లిమ్మా, రంజిత్ గౌడో, బుల్లు బెహరా, దివాకర్ గౌడో, నిరంజన్ బెహరా, భాస్కరరావు, కైలాస్ మహంతి, తదితరులు పాల్గొన్నారు.

పాడైన విద్యుత్ వైర్లు, లైట్లు పునరుద్ధరణ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: ఈ మండలము మేఘవరం పంచాయతీ, పాత మేఘవరం గ్రామంలో సముద్ర తీరం వరకు వున్న విద్యుత్ వైర్లు ఇటీవల వర్షాలకు గాలులకు తెగి పాడవటంతో స్థానిక సర్పంచ్ సర్పంచ్ పరపటి సునీత శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో పునరుద్ధరించే కార్యక్రమము చేయించారు. ఇటీవల గాలులకు తెగిపడిన విషయాన్ని ఆ గ్రామస్థులు సర్పంచ్ కు తెలియజేయటంతో, వెంటనే స్పందించి కొత్త విద్యుత్ వైర్ లను, అలాగే కొత్త వీధి దీపాలను సమకూర్చి ఏర్పాటుచేయడం జరిగిందని సర్పంచ్ తెలిపారు. ఈ కార్యక్రమం లో లైన్ మెన్ శ్యామలరావు, వైస్ సర్పంచ్ మంకు సింహాచలం, సిరిగిడి రాము, వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-సోంపేట: ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ జన్మదినోత్సవం సందర్భంగా సోంపేట తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలోని గాంధీ మండపం కూడలిలో రక్తదాన శిబిరం నిర్వహించారు. 30 మందికి పైగా కార్యకర్తలు రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే అశోక్ పట్ల ఎనలేని అభిమానంతో కార్యకర్తలు రక్తదానానికి ముందుకు రావడం గొప్ప విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సూరాడ చంద్రమోహన్, మద్దిల నాగేశ్వరరావు, చిత్రాడ శేఖర్, చిత్రాడ శ్రీనివాస్, బీన ఈశ్వరరావు, సానా షన్ముఖరావు, రెల్ల శ్రీనివాసరావు, బెల్లాన శ్రీకాంత్, కాంచన రాఘవదాసు, మధు, సానా షన్ముఖరావు, మల్లా నాగేశ్వరరావు, ప్రదీప్, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ టీచర్స్ కు కారుణ్య నియామకాలు చేపట్టాలి

- ఏపీఎంఎస్, ఎస్టీయు రాష్ట్ర అధ్యక్షులు మోహన్ రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: మోడల్ స్కూల్లో పనిచేస్తున్న సిబ్బంది రాష్ట్ర వ్యాప్తంగా ఇంత వరకు 21 మంది చనిపోయారని, కారుణ్య నియామకాలు లేని కారణంగా వారి కుటుంబాలు వీధిని పడ్డాయని, ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శ పాఠశాలలను విద్యాశాఖలో విలీనం చేయడం వలన మరియు 010 పద్దు ద్వారా జీతాలు తీసుకునే అవకాశం కల్పించినందున, చనిపోయిన కుటుం బాలకు కారుణ్య నియామకాలు జరిపి ఆ కుటుంబాలను ఆదుకోవాలని ఏపీఎం ఎస్ - ఎస్టియు రాష్ట్ర అధ్యక్షులు మోహన్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. స్థానిక వినీల హెూటల్ లో శనివారం నిర్వహించిన ఏపీ మోడల్ స్కూల్ జిల్లా కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్ సమస్యలు కూడా వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునిరత్నం మాట్లాడుతూ సిపిఎస్ సమస్యలు ఈ హెచ్ ఎస్ కార్డులు, పిఎఫ్ సమస్యలు అతి తొందర లోనే పరిష్కారం అవుతాయని, సమస్యలు పరిష్కారంలో మన యూనియన్ ముందంజలో ఉంటుందని ఉపాధ్యాయులకు హామీఇచ్చారు. ఎస్టియు జిల్లా అధ్యక్షులు ఎస్వి రమణమూర్తి మాట్లాడుతూ 2023 జూలై నెలలో మెమో నెంబర్ 2114846 ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 14 ప్రిన్సిపల్స్ 261 పీజీటీలు పదోన్నతుల కు కార్యదర్శి వెంకటకృష్ణారెడ్డి ద్వారా ఆర్డర్లు తీసుకున్నప్పటి నుంచి ఆదర్శ ఉపాధ్యాయులకు మంచి రోజులు వచ్చాయని దశాబ్ద కాలంగా ఉన్న బాలారిష్టాలు తొలగిపోయాయని అన్నారు. టీజీటీ తెలుగు, హిందీ పోస్టులను అప్ గ్రేడ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఎస్ టీ యు శ్రీకాకుళం మండల ప్రధాన కార్యదర్శి చింతల రామారావు, మోడల్ స్కూల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బొడ్డేపల్లి శ్రీనివాస్ రావు మరియు బగాన సత్యనారాయణ, రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డేనియల్, నూక ఉమా, పైడి ప్రమీల, విజయ కుమారి, బి. చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎమ్మెల్యే అశోక్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కవిటి: మండలంలోని రామయ్య పుట్టుగ ఎమ్మెల్యే అశోక్ నివాసం వద్ద ఇచ్ఛాపురం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు,గ్రామస్తులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అశోక్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే అశోక్ 41వ జన్మదినం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులు ఆధ్వర్యంలో కేక్ ను ఏర్పాటు చేసి ఎమ్మెల్యే అశోక్ చేతుల మీదుగా కేక్ కట్ చేయించారు. ముందుగా కవిటి గ్రామంలో వున్న శ్రీ చింతామణి అమ్మవారి కి,రామాలయంలో ఎమ్మెల్యే అశోక్ కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే నియోజకవర్గంలోని తెలుగు దేశం, జనసేన, బిజెపి నాయకులు, అదికారులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గోని ఎమ్మెల్యే అశోక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

గురుకుల పాఠశాలలో మిగులు సీట్ల భర్తీకి 13న పరీక్ష

విశాలాంధ్ర-ఎచ్చెర్ల : ఎచ్చెర్లలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాల/ కళాశాలలో మిగులు సీట్ల భర్తీకి ఈ నెల 13న ఉదయం 9 గంటలకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్టు ప్రిన్సిపాల్ ఎస్. పద్మజ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. 5, 6, 7, 8 తరగతుల్లో ఖాళీల భర్తీకి పరీక్ష నిర్వహించి మెరిట్ ప్రాతిపదికన సీట్లు భర్తీచేస్తామన్నారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో మిగులు సీట్లను పదో తరగతిలో వచ్చిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తామన్నారు. ఆసక్తి గల విద్యార్థినులు నిర్దేశించిన రోజు ఆధార్ కార్డు, కుల ధృవీకరణ పత్రాలు, పదో తరగతి (ఇంటర్మీడియట్లో అడ్మిషన్ కోసం) హాజర కావాలన్నారు. 5వ తరగతిలో ఎస్సీ 6, ఎస్టీ 3, 6వ తరగతిలో ఎస్సీ 5, ఎస్టీ 2, 7వ తరగతిలో ఎస్టీ 2, 8వ తరగతిలో ఎస్సీ 4, ఎస్టీ 1 సీట్లు ఖాళీ ఉన్నట్టు వివరించారు. ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ఎస్సీ 6, ఎస్టీ 1 సీటు ఖాళీ ఉన్నట్టు చెప్పారు.

రోడ్లపై హడలెత్తిస్తోన్న మూగజీవాలు...!

- రహదారిలో గుంపులు గుంపులుగా తిరుగుతున్న శునకాలు
- భయాందోళనలో ప్రజలు

విశాలాంధ్ర-టెక్కలి: మూగజీవాలతో పగలు, రాత్రి భయం... భయంగా... ఉందని స్థానికులు బెంబేలెత్తుతున్నారు. మండల కేంద్రమైన టెక్కలిలో రోజురోజుకీ వీధి కుక్కలు పశువులు విపరీతంగా రహదారులపై పెరిగిపోతున్నాయి. టెక్కలి ప్రధాన రహదారిలో, వివిధ జంక్షన్ లు వద్ద, పలు వీధులలో నిత్యం విహారం చేస్తున్నాయి. టెక్కలికి చుట్టుపక్కల ఉన్న గ్రామాల నుండి అనేకమంది ప్రజలు తమ పనులు కోసం నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. అయితే, వీధి కుక్కలు, పశువులు గుంపులు గుంపులుగా తిరుగుతూ వాహనదారుల పై, నడిచే వాళ్ల పై దాడికి దిగుతున్నాయి. కొన్నిసార్లు క్రూర మృగాలుగా రెచ్చిపోతూ దాడిలు చేస్తున్నాయి. దీనివలన పగలు రాత్రి ప్రజలు ఒంటరిగా వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ మధ్యకాలంలో టెక్కలిలో ఎటు చూసినా కుక్కలు పశువులు గుంపు గుంపులే కనిపిస్తున్నాయి. ప్రతిరోజు ఏదో ఒక చోట వీధి కుక్కలు బారినపడి గాయపడిన సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి.

కుక్కలు ఎక్కువ అవ్వడానికి కారణాలు

టెక్కలిలో ప్రతిరోజు దుకాణంలో వెలువడే మాంసం వ్యర్థాలని దుకాణదారులు నిర్లక్ష్యంతో ఎక్కడపడితే అక్కడ పడేస్తున్నారు. దీనితో వీధి కుక్కలు మాంసం వ్యర్థాలను తినడానికి అలవాటు పడుతున్నాయి. దీనివల్ల కుక్కలు రోజు రోజుకి పదుల సంఖ్యలో గ్రామాల నుండి పట్నంలోకి వస్తూ గుంపులుగా సౌర విహారం చేస్తున్నాయి. ఒక్కొక్కసారి వ్యర్థాలు దొరకపోయేసరికి అవి క్రూర మృగాలుగా మారి చిన్నపిల్లలు పై, వృద్ధులపై ఇష్టం వచ్చినట్టు దాడిలు చేస్తున్నాయి. దీనితో పిల్లలు వృద్ధులు రోడ్డుపై ఒంటరిగా తిరగాలంటే భయాందోళన చెందుతున్నారు. ఎన్నిసార్లు ప్రమాదాలు జరిగిన ఏ ఒక్కరూ పట్టించుకోవడంలేదని స్థానికులు వాపోతున్నారు. వీధి కుక్కల ను నిర్మూలించండి అని అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటం లేదని స్థానికులు అంటున్నారు. మరలా ఏ ఒక్కరూ కుక్క కాటుకు గురవకుండా ఉండేందుకు సంబంధిత అధికారులు స్పందించి వీధి కుక్కలను నియంత్రించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్లపై పశువుల తిష్ట

టెక్కలి మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పై పశువులు తిష్ట వేయడంతో వాహన చోదికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజు సాయంత్ర వేళల్లో పశువులు మంద రోడ్లపై గుంపులు గుంపులుగా తిరుగుతూ రోడ్లలో తిష్ట వేయడంతో వాహనలు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. రహదారిలో వాహనదారులు శబ్దాలు చేస్తే అవి ఎటు నుంచి ఎటువైపు దూసుకొని వస్తుందో తెలియక వాహనచోదకులు బిక్కుబిక్కు మంటూ వాహనాలు నడపాల్సిన పరిస్థితి నెలకొంది అంటున్నారు. టెక్కలి రహదారిలో ఉన్న పళ్ళ దుకాణాలు, కిరాని దుకాణాలు లో వ్యర్థ పదార్థాలను రోడ్లపై పారబోయడంతో వాటిని తినడానికి వచ్చి ఆ చుట్టుపక్కల రహదారిపైనే అడ్డంగా తిష్ట వేస్తున్నాయని స్థానికులు అంటున్నారు. దానివలన రహదారిలో పశువులు అడ్డంగా రావడంతో అనేకసార్లు ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహనదారులు వాపోతున్నారు. దీనిపై ఉన్నత అధికారులు స్పందించి రోడ్డుపై తిరుగుతున్న కుక్కలను, పశువులను నియంత్రించాలని స్థానికులు కోరుతున్నారు.

విశాలాంధ్ర శ్రీకాకుళం
పేజి : 2
ఆదివారం 11, ఆగస్టు 2024

సెబ్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

విశాలాంధ్ర-సోంపేట : సోంపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆర్.జైభీం ఆధ్వర్యంలో సిబ్బందితో కలిసి శనివారం జాతీయ రహదారిపై వాహన తనిఖీలు నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు గంజాయి, మత్తుమందు వంటి పదార్థాల అక్రమ రవాణాను నిరోధించడంలో భాగంగా కంచిలి మండలం జాడుపూడి సమీపంలో పలు వాహనాలను నిలిపి తనిఖీలు చేపట్టారు. వాహనదారులు అక్రమంగా మత్తుపదార్థాలు రవాణా చేసిన యెడల చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

ఘనంగా యుటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవం

విశాలాంధ్ర-మందస : ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆవిర్భవించి నేటికీ 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం మండలం హరిపురం గాంధీ జంక్షన్ వద్ద ఆవిర్భావ వేడుకలు మండల యూటీఎఫ్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా జాతిపిత గాంధీజీ విగ్రహానికి సీనియర్ ఉపాధ్యాయులు బి కుసరాజు, ఎం బాలకృష్ణ, ఆర్ సోమేశ్వరరావు, వేణుగోపాల్, జగన్మోహనరావు, జెవెల్ చక్రధర్, రమణబాబులు పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యుటిఎఫ్ పతాకావిష్కరణ జిల్లా పూర్వ కార్యదర్శి రాజాన పరమేశ్వరరావు చేశారు.50 సంవత్సరాలుగా సంఘం కోసం, సంఘ అభివృద్ధి కోసం, ఉపాధ్యాయుల సంక్షేమం కోసం సేవలు అందించిన మహనీయులకు నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిలర్ గుంట కోదండరావు మాట్లాడుతూ విద్యారంగాన్ని సమైక్యపరిచి అన్ని ప్రాంతాల, అన్ని మేనేజిమెంట్ల, అన్ని కేడర్ల సమైక్య సంఘంగా చారిత్రక అవసరంగా 1974 ఆగస్టు 10న ఏర్పడిన సంస్థ యుటియఫ్ అని, యుటియఫ్ స్థాపించిన వెంటనే అత్యవసర పరిస్థితి ఏర్పడిన లెక్కచేయక ఉపాధ్యాయుల పక్షాన నిలిచిందనీ కొనియాడారు. ఉపాధ్యాయులను బోధనకు మాత్రమే పరిమితం చేసి, పాఠశాల పర్యవేక్షణ కక్ష సాధింపుగా కాకుండా పొరపాటులను సరి చేసుకునే విధంగా ఉండాలనీ, విద్యారంగానికి హాని చేసే 117 జీవో పూర్తిగా రద్దు చేయాలని అన్నారు. జిల్లా కార్యదర్శి గున్న రమేష్ మాట్లాడుతూ కేవలం యుటిఎఫ్ ద్వారానే రీగ్రూపింగ్ స్కేళ్లు, పే స్కేళ్ళు పెంపులదకు, ఎయిడెడ్ టీచర్ల డైరెక్ట్ పేమెంట్ నుండి 60 సం?కు రిటైర్మెంట్ వరకు, మున్సిపల్ టీచర్ల జీతాల అక్కౌంట్ నుండి 010 వరకు, ఉపాధ్యాయుల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టే కౌన్సిలింగ్ జీఓ సాధనతోపాటు అప్రెంటిస్ నోషనల్ ఇంక్రిమెంట్లు, ఎస్ సి, ఎస్ టి అన్ ట్రైన్డ్ టీచర్ల నోషనల్ ఇంక్రి మెంట్ల సాధన, అప్రెంటిస్ విధానం రద్దుకు స్వతంత్రంగాను, సమైక్యంగాను అగ్రభాగాన నిలిచిపోరాడిన సంస్థ కేవలం యుటియఫ్ మాత్రమే అని తెలియజేశారు. అధ్యాయనం అధ్యాపనం సామాజిక స్పృహ కలిగిన సంఘంగా కోవిడ్ సమయంలో వేలాది అభాగ్యులకు వివిధ సేవా కార్యక్రమాలలో పాల్గొన్న సంఘంగా యుటిఎఫ్ కి పేరుందని చెప్పుకొచ్చారు. మండల ప్రధాన కార్యదర్శి దాసరి ఈశ్వరరావు మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో అగ్రగామి సంఘంగా ఉంటూ ఐక్య ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషిస్తూ ఫ్యాప్టోలో కోచ్చైర్మన్ మరియు జెఏసిలో సెక్రటరీ జనరల్ బాధ్యతలు నిర్వహిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల హక్కుల సాధనకు కృషి చేస్తున్న సంఘంగా యుటిఎఫ్ ఉందన్నారు. బైజూస్, టోఫెల్ సీబీఎస్ఈ.... వంటి పథకాల వల్ల ఏ పాఠశాలలో ఏ సిలబస్ ఉందో? ఏ పరీక్ష విధానం ఉందో? తెలియని పరిస్థితి ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల సహా అధ్యక్షులు ప్రియాంక మహారాణా, గంట గోపాలకృష్ణ, జిల్లా అకాడమిక్ సెల్ కో కన్వీనర్ కంచరాన మాధవరావు, జిల్లా కౌన్సిలర్లు జె.సోమేశ్వరరావు, టి.సోమేశ్వరరావు కే సోమేశ్వరరావు, జి రాజు, మండల కోశాధికారి సోమనాథ్ శిష్టు, ఎం రంగారావు, జి చంద్రశేఖర్ , మల్లేశ్వరరావు, టి రాంప్రసాద్, ఎస్ లోకనాథం, కే శ్రీనివాసరావు, ఎల్ జానకిరామ్, డి కిరణ్ కుమార్, బాలార్జున పాత్రో, ఎ అప్పారావు, పి నరసింహమూర్తి, పి ఈశ్వరరావు, ఆర్ గోవిందరావు, అశోక్ కుమార్, పి భీమారావు, ఎం లోకనాథం (రిటైర్డ్ టీచర్), జి కృష్ణారావు, అందాల లోకేష్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

పలాస : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో

శనివారం యుటిఎఫ్ ఆవిర్భావ దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అకడమిక్ సెల్ కన్వీనర్ ఎల్.వి.చలం యుటిఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి కంచరాన రమేష్ లు మాట్లాడుతూ యుటిఎఫ్ సంఘం ఏర్పడి నేటికీ 50 సంవత్సరాలు పూర్తయిందనీ విద్యారంగ సమస్యల పైన ఉపాధ్యాయులు సమస్యల పైన నిరంతరము రాజీలేని పోరాటం చేసిన సంఘంగా ఉపాధ్యాయుల మధ్యలో చెరగని ముద్ర వేసిందన్నారు ప్రతి ఒక్క ఉపాధ్యాయులు సామాజిక స్పృహ లక్ష్యంతో పనిచేయాలని పాఠశాల కోసం అదనంగా ఒక గంట పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేత బలోపేతం చేసే విధంగా ప్రభుత్వం తగు నిర్ణయాలు తీసుకోవాలన్నారు ఈ సందర్భంగా యుటిఎఫ్ గౌరవాధ్యక్షులు జి మధుసూదన్ రావు పతాక ఆవిష్కరణ చేయగా పతాక గీతాన్ని శశిధర్ వర్మ ఆలపించారు విద్యా రంగ పరిరక్షణకు ప్రతి ఒక్క ఉపాధ్యాయులు కృషి చేయాలని ప్రతిన పూనారు.ఈ కార్యక్రమంలో పలాస మండల అధ్యక్ష కార్యదర్శులు ఈ సిద్దేశ్వర రావు ఎస్ వి రమణ యుటిఎఫ్ నాయకులు తమ్మినేని జయరాం ఎన్వి పట్నాయక్ కే రవీంద్ర దువ్వాడ జనార్ధన టి మోహన్ బి వర ప్రసాద్ ,గోపి ,సంజయ్ కుమార్, శ్రీనివాస్ బాబు పాణిగ్రాహి జగదీష్ జయప్రద ఉమా చంద్ర పాపారావు రవికుమార్ రామారావు తదితరులు పాల్గొన్నారు.

నరసన్నపేట : యు.టి.ఎఫ్‌కు పోరాటాలే ఊపిరి అని, ఈ

50సంవత్సరాల కాలంలో యు.టి.ఎఫ్ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి అవిశ్రాంతగా శ్రమించి, ఎన్నో విజయాలు సాధించిందని యు.టి.ఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, రాజాపు దమయంతి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో యు.టి.ఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు, టి.సుధీర్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో జెండాను కార్యవర్గ సభ్యురాలు దమయంతి ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ కల్గిన సంఘంగా ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించుకునేందుకు ప్రతీ ఉపాధ్యాయుడు కృషి చేయాలని కోరారు. అనంతరం మండల ప్రధాన కార్యదర్శి, కె.ఆదినారాయణ మాట్లాడుతూ ఎంతో మంది అమరజీవుల త్యాగాల ఫలితంగానే యు.టి.ఎఫ్ ఒక మొనగాడుగా అభివృద్ధి చెందిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ ప్రతినిధులు, కోరాడ వైకుంఠరావు, ఆర్.శ్రీనివాసరావు, ఎన్.అప్పలనాయుడు, డి.లక్ష్మణరావు, తిరుమలరావు, రాజరత్నం, బాబూరావు, మన్మధరావు, వేణు పాల్గొన్నారు.

టెక్కలి : యుటిఎఫ్ ఆవిర్భవించి 50 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా టెక్కలి మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు కె దాలయ్య యుటిఎఫ్ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో నాయకులు కార్యకర్తలు, ఎంతో నిబద్ధతతో యుటిఎఫ్‌ను ఈ స్థాయిలో ఉంచారని గుర్తు చేశారు. యుటిఎఫ్ ఆశయాలు ఆచరణలు ఉపాధ్యాయులు నచ్చి యుటిఎఫ్‌ను రాష్ట్రములో అతి పెద్ద సంఘముగా తీర్చిదిద్దారని ఉపాధ్యాయుల నమ్మకాన్ని నిలబెడతామని, యుటిఎఫ్ సంఘము రాజీలేని పోరాటాలు చేసి రాష్ట్ర, జిల్లా, మండలాలలో ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తామని తెలియజేశారు. ప్రభుత్వము వెంటనే 117 రద్దుచేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని, నాణ్యమైన విద్య అందించుటలో ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా రేపు బారువలో జరుగు విద్యా సదస్సుకు ఎక్కువమంది హాజరై సదస్సును జయప్రదం చేయాలని మరియు డిసెంబర్ లో కాకినాడలో జరుగు స్వర్ణోత్సవాలను జయప్రదము చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పి గణపతిరావు, మండల ప్రధాన కార్యదర్శి టీ వైకుంఠరావు, పి ధర్మారావు, అధ్యక్షులు కుమార స్వామి, కోశాధికారి ఆర్ విజయ్ కుమార్, డి పాపారావు, కె నారాయణరావు, బి నారాయణరావు, ఎస్ లక్ష్మణరావు, ఎన్ కృష్ణారావు, బి శ్రీనివాసరావు, డి స్టాలిన్, ఆర్ ఆదినారాయ, ఐఎన్ ప్రభావతి, ఆర్ శారద, సిహెచ్ శ్రీనివాసరావు,

టీ వైకుంఠరావు, ఎం రాము, జి మోహనరావు, రఘు తదితరు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిస్టర్ డెంటిస్ట్ సేవలు అమోఘం : మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ

విశాలాంధ్ర-పలాస : మిస్టర్ డెంటిస్ట్ సేవలు అమోఘమని, పలాస కాశీబుగ్గ జంట పట్టణాల్లో దంతాలకు సంబంధించి కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందుబాటులోకి వచ్చిందని మాజీ ఎమ్మెల్యే గౌతు శివాజీ అన్నారు. శనివారం కాశిబుగ్గ న్యూ కాలనీలో గల మిస్టర్ డెంటిస్ట్ 12వ వార్షికోత్సవంలో పాల్గొని కేక్‌ని కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు ఆధునిక పరికరాలతో దంత వైద్యం అందుబాటులోకి వచ్చిందని మొట్టమొదటిసారిగా మిస్టర్ డెంటిస్ట్ దంత వైద్య ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందుబాటులో ఉందని అన్నారు. వైద్యులు మెట్ట లక్ష్మీనారాయణ మాట్లాడుతూ 12 ఏళ్ల క్రితం ప్రారంభించిన ఆసుపత్రి ప్రజల సహకారంతో అంచెలంచెలుగా ఎదిగి పుష్కరకాలం చేసుకుందని అన్నారు. జర్నలిస్టుల హెల్త్ కార్డు ద్వారా దంత వైద్యం అందజేస్తామని, అలాగే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కూడా ఉచిత వైద్యం తమ ఆసుపత్రిలో అందుబాటులో ఉందని దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ వార్షికోత్సవంలో మాజీ మంత్రి డాక్టర్ అప్పలరాజు, పలాస కాశీబుగ్గ మున్సిపల్ చైర్మన్ బల్ల గిరిబాబు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు మామిడి శ్రావణి, టిడిపి నాయకులు విఠల్,బడ్డ నాగరాజు, సప్ప నవీన్, అంబటి కృష్ణమూర్తి, వైసీపీ నాయకులు కౌన్సిలర్లు బోర బుజ్జి, సనపల సింహాచలం, బమ్మిడి సంతోష్ కుమార్, బల్ల శ్రీనివాస్,సిస్టు గోపి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల అభివృద్ధికి సమిష్టి కృషి అవసరం

విశాలాంధ్ర-ఆమదాలవలస : పంచాయతీల అభివృద్ధికి సర్పంచులు, పంచాయతీ కార్యదర్శుల సమిష్టి కృషి అవసరమని ఎంపీడీవో ఎస్.వాసుదేవరావు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కా ర్యాలయంలో సర్పంచులు, పంచా యతీ కార్యదర్శులకు నిర్వహిం చిన మూడు రోజుల శిక్షణ కార్య క్రమం శనివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధికి పంచా యతీలు పట్టుకొమ్మలని, అలాం టి పంచాయతీలను అభివృద్ధి బాటలో నడిపించే బాధ్యత అందరిపై ఉందన్నారు. పంచా యతీల అభివృద్ధికి సమగ్ర కార్యా చరణ ప్రణాళిక రూపొం దించాలన్నారు. పంచాయతీల అభివృ ద్ధిలో మౌలిక వసతులైన తాగు నీరు, పారిశు ద్ధ్యం, వీధి దీపాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహిం చాలని సూ చించారు. పంచాయతీ ఆదా`హన్ని పెంచే చెత్త నుంచి సంపదను తయారు చేసే విధానంపై ఆసక్తి చూపాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్డి దుంపల గోవింద రావు, పంచాయతీ కార్యదర్శులు బగాది నాగరాజు, పి.రమణమ్మ, లక్ష్మణరావు, సర్పంచులు బొడ్డేపల్లి గౌరీపతి రావు, మొండేటి కూర్మా రావు, రాయి చిన్నారావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో దాడులు హేయమైన చర్య

- సాక్షాత్తు రాజ్యాంగ నిర్మాత విగ్రహం పైనే దాడులా... - మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి

విశాలాంధ్ర-హిరమండలం : రాష్ట్రంలో కూటమి నేతల అరాచకాలు రోజురోజుకీ మితిమీరిపోతున్నాయని, అందుకు విజయవాడలోని అంబేద్కర్ స్మృతి వనంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం పై గురువారం రాత్రి టిడిపి నేతలు చేసిన దాడి ఉదాహరణగా కనబడుతోందని పాతపట్నం నియోజకవర్గమాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి అన్నారు.

ఆమె శనివారం పాతపట్నంలోని క్యాంపు కార్యాలయంలో ఓ ప్రకటన విడుదల చేసి మాట్లాడుతూ.. రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ ఎక్కడికక్కడే దాడులకు పాల్పడే ప్రభుత్వంగా కూటమి ప్రభుత్వం అతి తక్కువ కాలంలో పేరుపొందిందని అన్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును అగౌరవపరుస్తూ.. రాజ్యాంగ విరుద్ధమైన దాడులు చేయడం బాధాకరమని అన్నారు. రాష్ట్రంలో ఇటువంటి అనైతిక దాడులు వెంటనే ఆపాలని ఆమె అన్నారు. ఇటువంటివి కొనసాగితే ప్రజలు ఎదురు తిరిగే రోజులు అతి దగ్గరలోని వస్తాయని, దాడులు మానుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే పనిలో కూటమి నాయకులు ఉండాలని ఆమె అన్నారు.

మంచం ఎక్కిన సుబ్బుపేట

- కానరాని పారిశుధ్య చర్యలు
- డెంగ్యూ అనుమానంతో శ్రీకాకుళానికి తరలింపు

విశాలాంధ్ర-ఆమదాలవలస : రోగాల బారిన పడి సుబ్బు పేట గ్రామస్తులు ఆసుపత్రి మంచాల పాలయ్యారు. పారిశుద్ధ్యం విళ యతాండవం చేస్తుండడంతో గ్రామంలో రోగాల బారిన పడ్డారు. ఇసుక పాలెం పంచాయితీ పరిధి సుబ్బు పేట గ్రామంలో పైలా సూ ర్యం పరిస్థితి విషమంగా ఉంది ఆసుపత్రిలో చికిత్స పొందుతు న్నారు. సురవరపు సూరమ్మ వైరల్ ఫీవర్ తో సరుబుజ్జిలి ఆసు పత్రిలో చేరి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో డెం గ్యూ అనుమానం కారణంగా శ్రీకాకుళం తరలించారు. యార బాటి గాయత్రి, పోలిపల్లి చిన్న మ్మడు, యారబాటి నాగేశ్వర రావు వైరల్ జ్వరాలతో ఆసుప త్రిలో చికిత్స పొందుతున్నారు. సుబ్బు పేట గ్రామంలో అపరిశు ధ్యం విళయతాండవం చేస్తుంది. దీంతో రోగాల బారిన పడిన వారి సంఖ్య గంట గంటకు పెరుగుతుం ది. రోగాల బారిన ఎంతమంది పడుతున్నప్పటికీ అటు సచివాల యం సిబ్బంది గానీ ఇటు వైద్యా ధికారులు గాని కనీస చర్యలు చేపట్టిన దాఖలాలు లేవు. గ్రామం లో ఎటు చూసినా చెత్త పోగులు మురికి కూపాలను తలపిస్తున్నా యి. దీంతో ముక్కు పుటలదిరే దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. పంచా యతీ ఏఎన్ఎం కూడా స్థానికంగా చర్యలు చేపట్టకపోవడంతో సరు బుజ్జిలి శ్రీకాకుళం ఆస్పత్రులను ఆశ్రయించవలసి వస్తుంది. తాగు నీటి సరఫరా పైపులైన్లు పూర్తిగా మురుగు నీటిలో కూరుకు పోయా యి. ఇటీవల వాతావరణంలో వచ్చిన మార్పులు కురుస్తున్న వానలు కారణంగా గ్రామాల్లో అపరిశుద్ధ్యం నెలకొని దాని నుండి వెలువడే దుర్గంధంతో అక్కడ ప్రజలు రోగాల బారిన పడుతున్నారు. ఇటీవల ప్రభు త్వం పారిశుధ్య నిర్వహణ తాగు నీటి సరఫరా వ్యాధుల పట్ల నిరం తరం పర్యవేక్షణ ఉండాలని జిల్లా ఉన్నతాధికారులతో పాటు ప్రభు త్వం ఆదేశిస్తున్నప్ప టికీ అటు వంటి చర్యలు ఇసుక పాలెం పంచాయతీ పరిధిలో కనిపించ డం లేదు. గ్రామంలో తాగునీరు పారిశుద్ధ్యం నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో ప్రజలు వ్యాధుల బారిన పడుతున్నారు. ఎప్పటి కైనా మండలాధి కారులతోపాటు జిల్లా ఉన్నతాధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్తులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

ఆసరాలేని చిన్నారులకు స్టేషనరీ పంపిణీ

విశాలాంధ్ర-టెక్కలి: ఎచ్చెర్ల మండలం ఇబ్రహీంబాద్ గ్రామానికి చెందిన కీశే దా కంచరావు త్రినాధరావు జ్ఞాపకార్థం అతని బావమరిది సనపల నాగభూషణరావు ఆసరాలేని పిల్లలకు సాయం చేయాలనే ఆలోచనతో శనివారం టెక్కలి అభయం యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో టెక్కలి ఆదిఆంధ్ర వీధి మిరియం చిల్డ్రన్ హెూమ్ లో ఉన్న 37మంది చిన్నారులకు ఫలకలు, ఫ్లాంక్ లు, పెన్నులు, పెన్సిల్, పుస్తకాలు మరియు బిస్కట్లు, పంపిణీ చేసినట్లు అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అభయం యువజన సేవా సంఘం అధ్యక్షులు దేవాది శ్రీనివాసరావు తో పాటు సంఘ సభ్యులు అద్దాల వీరభద్రాచారి, మున్నా పాల్గొన్నారు.

ఈనెల 12న నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ : కలెక్టర్

విశాలాంధ్ర-పార్వతీపురం : నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞను ఈనెల 12న పెద్ద ఎత్తున చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఏ శ్యామ్ ప్రసాద్ ఆదేశించారు. శనివారం సంబంధిత అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం నివారించేందుకు 2020 ఆగస్టు 15న "నషా ముక్త్ భారత్ అభియాన్" అనే సామూహిక అవగాహనా కార్యక్రమాన్ని సామాజిక న్యాయం మరియు సాధికారత మంత్రిత్వ శాఖ ప్రారంభించిందన్నారు. ఈ కార్యక్రమాన్ని దేశంలోని అన్ని జిల్లాలకు విస్తరించడం జరిగిందని ఆయన చెప్పారు. ఈ ఏడాది "వికసిత్ భారత్ కా మంత్రా - భారత్ హెూ నషే సే స్వతంత్ రా" థీమ్ తో చేపట్టడం జరుగుతోందని ఆయన అన్నారు. ఆగస్టు 12నఉదయం 9 గంటలకు దేశవ్యాప్తంగా మాదకద్రవ్యాలపై ప్రతిజ్ఞ తీసుకునే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, ఇంజనీరింగ్, మెడికల్ కళాశాలలు, ఐఐఎంలు, ఐఐటీలు, పాలిటెక్నిక్ కళాశాలలు,ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్లు ఇతర ప్రజాసంస్థలు భాగస్వామ్యం అవుతాయని ఆయన తెలిపారు. ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, సంబంధిత అధికారులు అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ప్రతిజ్ఞ కార్యక్రమం సందర్భంగా బ్యాక్‌డ్రాప్‌ను ఏర్పాటు చేయాలని, సామాజిక, సాంస్కృతిక, క్రీడా కార్యకలాపాలను, మారథాన్‌లు, వాకథాన్‌లు వంటి క్రీడా టోర్నమెంట్లను నిర్వహించాలని, ప్రతి పాఠశాల/కాలేజీ ప్రాంగణంలో ఒక మొక్క నాటడం, దానిని నషా ముక్త్ భారత్ అభియాన్‌కి అంకితం చేయడం వంటి అంశాలను చేపట్టాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు తదితర అన్ని వర్గాలను ప్రోత్సహించాలన్నారు.

వృత్తి నైపుణ్యత నవీకరణ శిక్షణ కార్యక్రమం

విశాలాంధ్ర-పార్వతీపురం : వైద్య ఆరోగ్యశాఖ మరియు పుష్పగిరి కంటి ఆసుపత్రి సయుంక్తంగా వృత్తి నైపుణ్య నవనీకరణ శిక్షణ నిర్వహిస్తున్నట్లు జిల్లా నేత్ర వైద్యులు నగేష్ రెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో పార్వతీపురం మన్యం, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ పట్నం, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలలో వైద్య ఆరోగ్యశాఖలో విధులు నిర్వర్తిస్తున్న నేత్ర వైద్య అధికారులకు మరియు నేత్ర వైద్య సహాయకులకు తమ వృత్తిలో నైపుణ్యత నవీకరణ శిక్షణ కార్యక్రమం విజయనగరం లో వున్న పుష్పగిరి కంటిఆసుపత్రిలో హైదరాబాద్ పుష్పగిరి ఆసుపత్రి కంటి వైద్య నిపుణులుచే నేత్ర వైద్య చికిత్సలలో నవీకరణ పద్ధతులు మరియు సూచనలు అందించారు. ఇప్పుడున్న నేత్ర చికిత్సలకు తోడుగా ఈ నవీకరణ పద్ధతులతో చికిత్స ప్రజలకు మంచి ఫలితం ఉంటుంది అని పార్వతీపురం జిల్లా అందత్వ నివారణ సంస్థ నేత్ర వైద్య అధికారి జీరు నగేష్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా విజయనగరం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.భాస్కరరావు మరియు ఐదు జిల్లాల అందత్వ నివారణ సంస్థ అధికారులు పాల్గొన్నారు. ఈకార్యక్రమం ఆసుపత్రి ముఖ్యఆపరేషన్ అధికారి రాజేశ్వరరావు పర్యవేక్షణలో సిబ్బంది నిర్వహించారన్నారు.

వైసీపీ సీనియర్ నాయకులు ఈశ్వరనారాయణను మాజీ ఎమ్మెల్యే అలజంగి పరామర్శ

విశాలాంధ్ర-సీతానగరం: మండలంలోని జోగంపేట గ్రామానికి చెందిన వైసిపి పార్టీ సీనియర్ నాయకుడు, పార్వతీపురం మన్యంజిల్లా పార్టీ కన్వీనర్ పోల ఈశ్వర నారాయణ ఎడమకాలికి ఇటీవల కాలంలో గాయమై చికిత్స పొందిన విషయం తెలుసుకున్న మాజీ శాసనసభ్యులు అలజంగి జోగారావు శనివారంనాడు వైసీపీ నేతలతో కలిసి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య క్షేమ సమాచారం అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలన్నారు. ఆయనతోపాటుమండల పార్టీ అధ్యక్షులు బొంగు చిట్టిరాజు, జడ్పీటీసీ మామిడి బాబ్జీ, ఎంపీపీ ప్రతినిధి బలగ శ్రీరాములు నాయుడు, పార్వతీపురం పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాలకృష్ణ, ఫ్లోర్ లీడర్ మంత్రి రవికుమార్, వైస్ ఎంపీపీ సిద్ద జగన్నాధం, పార్టీ సీనియర్ నాయకులు పోల సత్యన్నారాయణ, ఎస్ తిరుపతిరావు, ఏగిరెడ్డి గోపాల నాయుడు కార్యకర్తలు పాల్గొన్నారు.

డిగ్రీ రెండో సెమిస్టర్ సప్లమెంటరీ ఫలితాలు విడుదల...

విశాలాంధ్ర-ఎచ్చెర్ల: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ అనుబంధ డిగ్రీ కళాశాలల విద్యార్థుల రెండో సెమిస్టర్ సప్లమెంటరీ ఫలితాలను శనివారం విడుదల చేశారు. 2020,2021,2022 విద్యా సంవత్సరాలకు సంబంధించి సప్లమెంటరీ ఫలితాలను వర్సిటీ వెబ్సైట్లో అందుబాటులో ఉంచామని డీన్ డాక్టర్ ఎస్.ఉదయభాస్కర్ తెలిపారు. డిగ్రీలోని అన్ని కోర్సులకు కలిపి 6,011 మంది విద్యార్థులు 12,597 సబ్జెక్ట్ పేపర్లు రాయగా, 7,416 సబ్జెక్టు ఉత్తీర్ణులై 58.87 శాతం నమోదైంది.

అంబేద్కర్ విగ్రహంపై దాడి హేయమైన చర్య

- దాడులు మాని సంక్షేమ పథకాలు అందించండి... - మాజీ ఉపముఖ్యమంత్రి పుష్పశ్రీవాణి

విశాలాంధ్ర-కురుపాం : మహానుభావుల విగ్రహాలు ధ్వంసం, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కేడర్ పై దాడులు మానుకొని రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అమలుచేయాలని మాజీ ఉపముఖ్యమంత్రి పాముల పుష్పశ్రీ వాణి డిమాండ్ చేశారు. విజయవాడ నడిఒడ్డున ఉన్నటువంటి అంబేద్కర్ మహా శిల్పంపై కూటమి మద్దతుదారులు దాడికి పాల్పడ్డారని ఆరోపణలు చేస్తూ నిరసనగా కురుపాంలో శనివారం రాత్రి బస్టాండ్ నుండి వైయస్సార్ విగ్రహం వరకు కొవ్వొత్తులు ర్యాలీ చేపట్టారు . అనంతరం ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో అంబేద్కర్ రాజ్యాంగం పక్కన పెట్టి లోకేష్ రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తున్నారని అన్నారు. భారత పవిత్రమైన రాజ్యాంగం రచించిన అంబేద్కర్ విగ్రహాలనే ఈ కూటమి ప్రభుత్వం హయాంలో ధ్వంసం చేస్తుంటే సామాన్య ప్రజలకు ఏ విధంగా న్యాయం జరుగుతుందని ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అవుతున్నప్పటికీ హత్యలు, అత్యాచారాలు విపరీతంగా పెరిగిపోయావని కూటమి ప్రజలకు ఇచ్చినటువంటి సూపర్ సిక్స్ పథకాలు ముందు అమలు చేసి చూపించాలని కానీ రాజ్యాంగాన్ని రచించినటువంటి మహా నాయకుడు లాంటి విగ్రహాలు కూల్చడం ఈ ప్రభుత్వానికి సమంజసం కాదని అన్నారు .వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చినటువంటి పథకాలను పేరు మార్చారు తప్ప ఇంకా కొత్త పథకాలు ఏమీ పెట్టలేదని అవి కూడా ఇంకా ప్రజలకి అందకపోవడం దారుణం అని,విగ్రహాలపై దాడులు అరాచకాలు ఆపి ప్రజలకు ఇచ్చినటువంటి హామీలు వెంటనే అమలు చేయాలని వైసిపి పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. మన్యం జిల్లా వైసీపీ అధ్యక్షులు శత్రుచర్ల పరీక్షిత్ రాజ్ , ఎంపీపీ శెట్టి పద్మావతి, జడ్పిటిసి, జి సుజాత, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జిలాని, వైసీపీ జిల్లా అధికార ప్రతి శెట్టి నాగేశ్వరరావు, ఐదు మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తల సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు అమ్మబిడ్డల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర-పార్వతీపురం : పార్వతీపురం మన్యంజిల్లా కేంద్రంలో జిల్లాఆసుపత్రి ఆవరణలో జిల్లెళ్లమూడి అమ్మ సేవాసమితి అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటుచేసి మూడేళ్లయిన సందర్భంగా నేడు తృతీయ వార్షికోత్సవం మరియు అమ్మబిడ్డల ఆత్మీయ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు సేవాసమితి సభ్యులు తెలిపారు. స్థానిక ఎన్జీవో హెూంలో జరగనున్న ఈకార్యక్రమంలో డాక్టర్ మంచుపల్లి శ్రీరాములు, పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వాగ్దేవి, ప్రముఖ కథారచయిత గంటేడ గౌరు నాయుడు, ఆంధ్ర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల రిటైర్డ్ ప్రొఫెసర్ కవిరాయుని రామేశ్వరరావు పాల్గొంటారని ,ఈకార్యక్రమాన్ని జయప్రదం చేయాలని అధ్యక్ష కార్యదర్శులు గంటేడ సోమేశ్వరరావు, గంటేడ చిన్నంనాయుడులు తెలిపారు.

ఘనంగా శ్రీ షిర్డీసాయి 16వ వార్షికోత్సవం

విశాలాంధ్ర-నరసన్నపేట : పట్టణంలో కలివరపుపేట వీధి సమీపంలో వున్న సాయినగర్‌లో శనివారం శ్రీ షిర్డీసాయిబాబా ధ్యాన మందిరం 16వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. మందిరం అర్చకులు, భద్రం, చెల్లూరి విశ్వనాధం ఆధ్వర్యంలో స్వామివారికి వేకువజామున కాకడ హారతి, పాలు. పంచామృతాలు, సుగంధ ద్రవ్యాలతో అభిషేకాలు జరిపారు. మధ్యాహ్నం 12గంటలకు సుమారు 3వేల మందికి అన్నసమారాధన నిర్వహించారు. సాయంకాలం సంధ్యాహారతి, రాత్రి, తేజ్ హారతి ఇచ్చి, భజన బృందాలు ఆధ్వర్యంలో సాయిబాబు పాటలు, మహిళలు నిర్వహించిన కోలాటం పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో శ్రీ షిర్డీసాయి ధ్యాన మందిరం కమిటీ సభ్యులు, వైశ్యరాజు సత్యానందరాజు, తంగుడు షణ్ముఖరావు, పొట్నూరు నీలం, వైశ్యరాజు కేశవరాజు, భక్తులు, కోట త్యాగరాజు, కిల్లంశెట్టి కోటేశ్వరరావు, ముద్దాడ సింహాచలం, బరాటం ప్రభాకరరావు, యోగా సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

గ్రామస్థాయిలో రాఖీల వ్యాపారాల జోరు

విశాలాంధ్ర-జలుమూరు : మరి కొద్ది రోజుల్లో జరగనున్న జంధ్యాల పౌర్ణమి అన్నదమ్ముల అనుబంధం ప్రక్రియ రాఖీ పౌర్ణమి సందర్భంగా గ్రామస్థాయిలో రాఖీల సందడి ఏర్పడింది. ప్రతి గ్రామంలో వ్యాపారులు అనేక రకాలైన రాఖీలు అమ్మకాలకు సిద్ధం చేశారు. రాఖీ ధరలు పెరగడంతో అన్నదమ్ములు తాలూకా అభిమానాన్ని వీడక అధిక ధరలైన కొనుగోలు చేస్తూ ఆనంద సంబరాల కోసం ఎదురుచూస్తున్నారు. ఈ కలయిక అన్నదమ్ముల ఆప్యాయతకు చక్కనైన పండగ కనుక అందరూ రాఖీల కోసం నిరీక్షిస్తున్నారు.

నందిగాం కుక్కల దాడిలో 40 గొర్రె పిల్లల మృతి

విశాలాంధ్ర-నందిగాం : శివరాంపురం గ్రామానికి చెందిన దుబ్బ వసంతులు గొర్ల మందలో ఉన్న 40 గొర్రె పిల్లలను శనివారం కుక్కలు దాడిలో మృతి చెందాయి. భావనపాడు సమీపంలో గొర్రె పిల్లలు వలలో భద్రపరిచి గొర్రెలు మంద మేపేందుకు బయటికి వెళ్లిన నేపథ్యంలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీంతో గొర్రెలు యజమాని లబో దిబో మంటూ ఆవేదన చెందుతున్నారు.

ఎంపిడిఓ కార్యాలయంను క్రషర్ బుగ్గితో చదునుచేసిన సర్పంచ్

విశాలాంధ్ర-సీతానగరం : స్థానిక మండల పరిషత్ కార్యాలయం ఆరుబయట మైదానాన్ని క్రషర్ బుగ్గితో పెదబోగిల మేజర్ పంచాయతీ సర్పంచ్ జొన్నాడ తేరేజమ్మ గరికయ్య చదును చేశారు. గోతులను కప్పివేశారు. వారంరోజుల క్రితం కార్యాలయం ఎదుట గోతులని కూడా దగ్గరుండి సిమెంట్ కాంక్రీట్ తో కప్పించారు. సర్పంచ్ కు, సిబ్బందికు ఎంపీడీవో ఈశ్వరరావు, పంచాయతీ విస్తరణ అధికారి కుమార్ వర్మ, మండల పరిషత్ సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.